## లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి తారా నగర్ వీకర్ సెక్షన్ కాలనీ లోని ప్రాథమిక పాఠశాల లో శనివారం నాడు లక్ష్య ఫౌండేషన్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు నోటోబుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణి చేశారు. ఈ సందర్భం గా సునీల్ కుమార్ మాట్లాడుతూ మంచిగా చదువు కొని తల్లి దండ్రులకు, గురువుల కు విద్యార్థిని విద్యార్థులు మంచి పేరు. తేవాలని కోరారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ సెక్రెటరీగా ఆలురాణి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణస్టేట్ మహిళకాంగ్రెస్ పార్టీఅధ్యక్షురాలు సమక్షంలో గాంధీభవన్ లో రంగారెడ్డిజిల్లా మహిళకాంగ్రెస్ పార్టీఅధ్యక్షురాలు చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ తరఫునమహిళ సెక్రటరీగా నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి ఆలురాణిమాట్లాడుతూనాకుఇంతటిగొప్ప అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు నాకు పదవీ రావడానికి సహకరించిన తెలంగాణస్టేట్ మహిళా అధ్యక్షురా లురంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత కి ధన్యవాదాలుమహిళా కాంగ్రెస్ సంస్థను మరింత బలోపేతం చేయడానికి మరింత చైతన్యవంతం చేయడానికి న వంతు కృషిచేస్తాననని తెలియజేస్తున్నానుఅలాగే నాతోటి సహచరులకి ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలియ జేస్తున్నాను అని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళలు కార్యకర్తలుభారీసంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధ్యక్షులు ఎన్విటి ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, ముత్యాల సర్వయ్య, పిఎసి ఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, సభ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించినారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉం టానని, అవుట్డోర్ స్టేడియం అందుబాటులోకి వచ్చే విధంగా చేస్తానని, ఇండోర్ స్టేడియం పనులు అతి త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సామాజిక సేవలు క్రీడాకారులకు కళాకారులకు అండగా అండగా ఉంటున్న దేవర కొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులని అభినందించినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, వైయస్ కరుణాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యూనిస్, తాళ్ల సురేష్, సన్నీ, ముత్యాల రవి, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, మెటిల్డ స్కూల్ కరస్పాండెంట్ రమేష్, ఎర్ర కృష్ణ, వంగూరు వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు, సతీష్ గౌడ్, చందు నాయక్, సందీప్, కిన్నెర హరికృష్ణ, హెూటల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, శేఖర్ ,గుంజ వాసు, అజయ్ చంద్ర, డాన్స్ మాస్టర్ జగన్, కరాట మాస్టర్ శ్రీను, రవి ,గిరి ,రాజ్ కుమార్, క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు 15 వేల రూపాయలు అందజేత



దేవరకొండ నీలగిరి వార్త

అచ్చంపేటకి చెందిన అనూష భర్త రఘునాథ్ శర్మ స్థానిక స్కూల్ లో చిన్న టీచర్‌గా జాబ్ చేస్తున్నారు. గత 3 నెలల క్రితం గొంతుకి సంబందించిన కాన్సర్ రావడంతో దాదాపు 8లక్షల దాక ఖర్చు చేసారు. మళ్ళీ తరచుగా హాస్పిటల్‌కి వెళ్లాల్సి ఉంది. డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. కనీసం మందు ఖర్చుల నిమిత్తం అయినా సహాయం కావాలని కోరడంతో శనివారం హెల్పింగ్ హ్యాండ్ అసోసియేషన్ తరఫున 15500/-ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో సభ్యులు రేవత్ రెడ్డి, సునీత,అన్వేష్, సాయిచంద్ర, సృజన, రిషి, మణిదీప్, అంజి పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటర్నేషనల్ అవార్డ్‌ల మహోత్సవం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హైదారాబాద్ నగరంలోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ పరసా పరిమళ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ అవార్డు మహోత్సవ పురస్కారాలు 2025 పేరిట ఆ సంస్థ ఫౌండేషన్ వ్యవస్థ పకరాలు ఆర్గనైజర్, సింగర్, నంది అవార్డు గ్రహిత పరసా పరిమళ అధ్యర్యంలో చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ లో శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా దైవజ్ఞ శర్మ, మ్యూజిక్ డైరక్టర్ ప్రణయ్ కుమార్ హాజరై నార ని ఆ సంస్థ వ్యవస్థప కరాలు పరస పరిమళ తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రము ఖులకు అవార్డులతో సత్కరించారు. ఈ సంస్థ కు పూర్తి అండదండలు అందిస్తున్న కో ఆర్డినేటర్ అమృత శ్రీ వర్మిణి సంస్థ అధ్యక్షుడు గా యకుడు స్వరశ్రీ డా. పెట్లు కొండల్‌రావు మాట్లాడుతూ అ వార్డు గ్రహితలకు అభినందనలు తెలిపారు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంగీతా విభావరి లో గాయనీ గాయకులు ఆలపించి న పాటలకు ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది.' వారికి అభినందనలు పరస పరిమళ తెలిపారు. ముఖ్యంగా గాయకుడు, సీనీయర్





జర్నలిస్ట్ పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు పాడిన స్వరరాగ గంగా ప్రవహమే (శృతిలయలు) పాటకు విశేష స్పందన లభించింది ఆయనను శాలువా,' మెమెంటో తో సత్కరించారు. ఈ కార్య క్రమంలో అవార్డులు పొందిన వారు వరుసగా మ్యూజిక్ డైరక్టర్ ప్రణయ్ కుమార్, డా. మల్లెపూల వెంకట రమణ, న్యూస్ రిపోర్టర్ లక్ష్మణ్, రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్, వాణి శాలిని, షాహిదా ఖాన్, శ్రీలత, కటకం బాస్కర్, శరవణ్, వరుణ్ తదితరులుఉన్నారు.

## హయత్ నగర్ కోర్టులో న్యాయవాదులకు కోర్టు డైరీలు, క్యాలెండర్‌ల పంపిణీ: బొడ్డు బిక్షపతి గౌడ్

హయత్ నగర్ నీలగిరి వార్త (ఫిబ్రవరి 1):

హయత్ నగర్ కోర్టులో బొడ్డు బిక్షపతి గౌడ్ అధ్యక్షులు హయత్ నగర్ కోర్ట్, టీపీసీసీ లీగల్ సేల్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా, ఆధ్వర్యంలో న్యాయవా దులకు డైరీ కోర్టు క్యాలెండర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ హయత్ నగర్ కోర్టు 20 సంవత్సరాల చరిత్రలో ఇదే మొట్ట మొదటిసారి అని డైరీలను మరియు క్యాలెండర్లను న్యాయవాదులకు ముద్రించి పంపిణీ చేయడం జరిగిందని, అతి త్వరలో హైకోర్టు జస్టిస్ చేతుల మీదుగా నూతన బార్ అసోసియేషన్ను ప్రా రంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ సంవత్సరం హయత్ నగర్ కోర్ట్ చరిత్రలోనే లెక్కించ దగ్గ విషయమని, హయత్ నగర్ కోర్టులో అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుందని అతి త్వరలో కొన్ని కొత్త కోట్లు కూడా ప్రారంభించడం జరుగుతుందని నూతన జడ్జిల నియామకం కూడా అతి త్వరలో జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు ఉపాధ్యక్షులు అంకూరి రవి, ప్రధాన కార్యదర్శి నందుడి సంతోష్ కుమార్ గౌడ్,




సహాయ కార్యదర్శి బండి నరేష్ గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్, కోశాధికారి తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, మహిళా కార్యదర్శి తూము సరిత కార్యనిర్వాహక సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, సింగపంగు రాజేష్, వేదం సాయి కృష్ణ, సునగంటి జయసుధ మరియు సీనియర్ న్యాయవాదులు మోడెమ్ ప్రభాకర్ గౌడ్, కూరపాటి వెంకటేశ్వర్లు, గజ్జలు సైదిరెడ్డి, టీ.సత్తయ్య, మంచాల శంకర్, కోర్టు సూపరింటెండెంట్ దార రాములు, కోర్టు సిబ్బంది సాంబ, రతన్, మహిళా సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## నిర్మల్ మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్ గౌడ్‌కి ఘనంగా సన్మానం

హైదరాబాద్ నీలగిరి వార్త (ఫిబ్రవరి1):

నిర్మల్ మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అమరబోయిన జగదీశ్వర్ గౌడ్ ని ,జిల్లా కేంద్రం లోని తన కార్యాలయంలో శనివారం నాడు గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో, పూల మాలలు, పుష్ప గుచ్ఛములతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు ప్లావల గోపి గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పడాల రాజేందర్ గౌడ్, కొండ బాల గౌడ్, నిర్మల్ మున్సిపల్ రామగోని కౌన్సిలర్ నర్సాగౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు



అనుముల భాస్కర్, మోకుదెబ్బ జిల్లా నాయకులు కొండ మురళి గౌడ్, పీసర శ్రీనివాస్ గౌడ్, తీగెల శ్రీనివాస్ గౌడ్, సుధాగొనె తిరుపతి గౌడ్, నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మా యుద్ధం మొదలయ్యింది

**ఫిబ్రవరి 7వరకు వర్గీకరణ చేయకుంటే**

**లక్ష డప్పులు వేల గొంతులతో హైద్రాబాద్లో**

**సునామీ సృష్టిస్తాం**

**ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ**

**మందకృష్ణ మాదిగ**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

కాంగ్రెస్ ప్రభుత్వంపై మా యుద్ధం మొదలవుతుందని ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు రేవంత్ రెడ్డి సర్కారు కట్టుబడి ఉంటే ఫిబ్రవరి 7వ తేదీకి ముందే నిర్ణయం తీసుకోవాలని లేదంటే ఫిబ్రవరి 7న మాదిగల సునామీ హైద్రాబాద్ ను తాకుతుందని ఆ సునామీలో ఎవరైనా కొట్టుకుపోక తప్పదని ఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శు క్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 7న హైద్రాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద బాబూ జగ్జీవన్రామ్ విగ్రహం వద్దకు చేరుకున్న ఆయనకు మాజీ కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యాజాని మంగళహారతులు పట్టి స్వాగతం పలుకగా డప్పు కొడుతూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో తెలంగాణాలో మొదటగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన మాటను ఐదు నెలలు అయినా నిలబెట్టుకోకపోవడం తోనే లక్ష డప్పులు వేల గొం తుల కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగిం దన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే ఫిబ్రవరి 7న మా లక్ష డప్పులు వేల గొం తుల కార్యక్రమం నిర్వహించే అవసరమే ఉండేది కాద న్నారు. నిండు శాసన సభలో చెప్పిన మాటను నిల బెట్టుకో లేక పోయాడని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేశారని ఇక్కడ అమలు చేయ లేకపోయారని అన్నారు. నోటిఫికేషన్‌కు ముందే వర్గీకరణ చేస్తామని చెప్పి మాల రాజకీయ నాయకులు తెచ్చిన వత్తిడి మేరకు ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంతో ఎంతో మంది మాదిగ నిరుద్యోగులు నష్టపోయారని అన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు అడ్డుతగిలే మాలలకు భవిష్యత్తులో పుట్టగతులు లేకుండా చేస్తామని వారి మాటలు విని వర్గీకరణ చేయకుంటే రేవంత్ సర్కార్ కూడా కుప్పకూలిపోతుందని హెచ్చరించారు. ఏది కావాలో తేల్చుకోవాలని మాలలు స్వార్థపరులని అన్ని రంగాల్లో ఎదిగారని వాళ్ళు ఇంకా మాకు అడ్డం తగిలితే మౌనంగా చూస్తూ ఊరుకోమని వారి మాటలకు విలువిచ్చి వర్గీకరణ చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై మా యుద్ధం మొదలవుతుందన్నారు. శాంతియుతంగా ప్రదర్శనకు వెళుతున్నామని వర్గీకరణ చేస్తే మేము స్వాగతిస్తామని లేని పక్షంలో మా డప్పులే మా అగ్రహాన్ని తెలియజేస్తాయన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు డప్పు వేసుకొని సునామిలా హైదరాబాద్‌కు తరలిరావాలని వేలాది మంది కళాకా రుల గొంతులతో జరిగే సాంస్కృతిక కార్యక్రమాన్ని మాదిగ బిడ్డలు, అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న, గిద్ద రామ నరసయ్య, మాచర్ల సైదులు,సింగర్ మల్లిక, సూర్యాపేట జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి, కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, వల్దాస్ సౌమ్య జానీ ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా మండల గ్రామస్థాయి కుల సంఘాల నాయకులు డప్పు వాయిద్య బృందాలు సంస్కృతిక కళాబృందాలు కోలాట బృందాలు కళాకారులు మహిళలు కళాకారులు కుల సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్నటువంటి శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎండి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ అధ్యక్షుడు రఘు, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి మరియు గ్రామస్తులు సమక్షంలో ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధను ప్రోత్సహించేలా అన్ని మతాల దేవాలయాల అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. గత మూడు తరాలుగా మా కుటుంబం పేదల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తోంది. ఇళ్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మా కుటుంబం చేపట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతోంది. ఇప్పుడు నేనూ మా కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పటాన్‌చెరు పెద్దల సహకారంతో మరింత సమగ్రంగా ముందుకు సాగుతాను. భవిష్యత్తులో ప్రజలు ఆశించే విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పృథ్వీరాజ్ అన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



హయత్ నగర్ నీలగిరి వార్త (ఫిబ్రవరి 1):

హయత్ నగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర కాలనీలో జరుగుతున్న నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భవిష్యత్తు కాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా రోడ్డుకు ఇరువైపులా లెవెల్స్ సరి చేసుకుంటూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, శేషు కుమార్,సుధాకర్, శేషగిరి, సునీత, పద్మ , మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 200 పై చిలుకు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయుని నాన్ టీచింగ్ క్రీడా ఉపాధ్యాయులుగా అధ్యంతం పాఠశాలలో బోధనను ఆటలను నిర్వహించి సందడి చేశారు. చిన్నారులు తరగతి గదిలో తోటి విద్యార్థులతో బోధన చేస్తూ సరదాగా గడిపారు పాఠశాలలో ఉపాధ్యాయులుగా ముస్తాబైన చిన్నారులు చూపర్లను ఆకట్టు కున్నారు. అన్ని వృత్తులలోకెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఉపాధ్యా యులకు ఎల్లలేని గౌరవ మర్యాదలు ఉన్నాయని విద్యార్థి ప్రాథమిక విద్య నుండి ప్రాథమికోన్నత విద్య వరకు చదివే రోజుల్లో స్వపరిపాలన దినోత్సవం జీవితాంతం గుర్తుండే విధంగా హృదయాలలో నిలిచిపోతుందని ఆశాభావాన్ని చిన్నారులు మాటల ద్వారా వ్యక్తపరిచారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా పలు విద్యార్థులు ప్రసంగించిన తీరు తల్లిదండ్రులను మంత్రముగ్ధులను చేసింది .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సి రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ సామాజిక బాధ్యత స్వయంపాలన నైపుణ్యాలను అలవర్చుకోవడం కోసం స్వయంపాలన దినోత్సవాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థు

## నేడు జరగబోయే రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలి

**పానుగోటి రంగా...**

**జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యాపేట...**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 1



మునగాల:బీసీరాజ్యాధికారం కోసం పార్టీలకు అతీతంగా కుటుంబ సమేతంగా ప్రతి గడపగడప కదలి రావాలని సూ ర్యాపేటజిల్లా బీసీసంక్షేమసంఘం అధ్య క్షుడు పొనుగోటి రంగా అన్నారు. మున గాల మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశంలో వారు మాట్లా డుతూ,అగ్రవర్ణాల వెన్నులో వణుకు పుట్టేలా బీసీ కుటుంబాల మహా సమ్మేళనం ఉ ంటుందని అన్నారు.బీసీల రాజ్యాధికారం సాధించేందుకు, బహుజనులే రాజ్యం ఏలేందుకు రాజకీయ యుద్ధభేరికి బీసీలు కదలి రావాలని పిలుపునివ్వడం జరిగింది.నేడు వరంగల్ లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి విజయవంతంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు చెల్లించలేని ఏజెన్సీ

### ఏజెన్సీ పై చర్య తీసుకోవాలని డిమాండ్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల ఐదు నెలలు అవుతున్న జీతాలు చెల్లించలేని ఎల్లారెడ్డి గణేష్ ఏజెన్సీ మరియు బాన్సువాడ వీరభద్ర ఏజెన్సీల లపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలి. అదేవిధంగా వైద్య విధాన పరిషత్ అధికారులు చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమాలు ధర్నా నిర్వహిస్తే కార్మికుల పై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని సీనియర్ ఏఐటియుసి రాష్ట్ర నాయకులు మాజీ వి ఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది ఆయన కాంట్రాక్టర్లను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము వారికి రావాల్సిన జనవరి నాటికి ఐదు నెలల వేతనాలు ఇవ్వాలని వేతనాలు ఇవ్వమంటే పనిల నుండి తొలగిస్తామని కాంట్రాక్టర్లు బెదిరించడం జరుగుతుందని కార్మికులను తొలగిస్తే కలెక్టర్ ఆఫీసు ముందు రిలే దీక్షలు అన్ని ఆసుపత్రుల కార్మికులు పాల్గొంటారని ఆయన అన్నారు. ఇప్పటికైనా 60 ప్రకారం వేతనాలు 15600 ఇవ్వాలి కానీ కాంట్రాక్టర్ కార్మికులకు 11 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. మిగతా డబ్బులు 3600 పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంపై చెల్లిస్తున్నామని చెప్పడం జరుగుతుంది, అదనంగా వెయ్యి రూపాయలు కార్మికుల నుండి శ్రమదోపిడి చేస్తున్నారు. వీరి పైన చర్యలు తీసుకోకుండా కార్మికులపై ఆందోళన చేస్తే సస్పెండ్ చేయడం సరైనది కాదని కార్మికులకు ఐదు నెలల వేతనాలు లేక ఆస్పత్రి ముందు ఆందోళన చేయడం జరిగిందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించాలని ఆయన అన్నారు. కార్మికులు అద్దెకిరాయి కట్టలేక స్కూల్ ఫీజులు కిరాయి సామాన్లు లేక ఇతర సరుకులు లేక అప్పుల పాలై అప్పుల ఉబ్బిలలో చిక్కుకున్నారని ఆయన అన్నారు. ధర్నా చేసిన కార్మికులను వెంటనే వీధిలోకి తీసుకోవాలని అలాగే కార్మికులకు జిల్లాల వేతనాలు వెంటనే సెక్యూరిటీ గార్డ్ ఇతర కార్మికులకు ఐదు నెలల బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏఐటీయూసీ పి.బాలరాజు, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్.దశరథ్, మున్సిపల్ జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా మైసమ్మ దేవత పున: ప్రతిష్ట మహోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి పట్టణంలోని, అశోక్ నగర్ కాలనీ ఎక్సైజ్ ఆఫీస్ పక్కన, మైసమ్మ దేవత మైసాసుర మర్దిని పున: ప్రతిష్ట మహోత్స కార్యక్రమాలు శనివారం నుండి మూడు రోజులపాటు జరుగుతున్నాయి. అందులో భాగంగా 8:30 నిమిషాలకు శాంతి పాఠం, వేద శాస్తి, గోపూజ, పుణ్యవచనం, దేవానంది కండ దీపారాధన నవగ్రహ ముతయోగిని పలు కార్యక్రమాలు అలాగే విగ్రహ శోభయాత్ర జరుగుచున్నవి. భక్తిశ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. నేడు ఆదివారం రోజున శాంతి పీఠం గురు వందనం నిత్యపూజ జపవమం మాస్నాపానం దాన్యాధివాసం పుష్ప ఫలదీవాసములు ప్రదోషకాల పూజ సామూహిక కుంకుమార్చన దీపారాధన సేవ జరుగును. ఎల్లుండి 3/2/2025. సోమవారం రోజున మూలమంత్ర ఆసనంలో భర్త వ్యాసం రేవతి నక్షత్ర యుత్తై మేష లగ్న పక్షరాంశ సుమూర్తమున 11.45. నిమిషాలకు యంత్రప్రతిష్టామూర్తి ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట మహా పూజ బలిహరణం మహాపూర్ణావతి ప్రసాద వితరణ జరిగిన అనంతరం అన్నదాన ప్రసాద వితరణ జరుగును. కాబట్టి భక్తులు సంఖ్యలో వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందగలరు.

# బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**-రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం కొండా దేవయ్య**

**- కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన కార్యాలయంలో జరిగిన సమావేశంలో కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలల్లో చదువుతున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సంబంధించిన స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు సుమారు 4,600 కోట్ల రూపాయలు చెల్లింపులో జాప్యం జరుగు చున్నందున, విద్యార్థులు వారితో పాటుగా వారి తల్లి తండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున త్వరగా నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరార ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులు రోడ్డు ఎక్కి నిరసనలు తెలుపు తుండడం చాల బాధాకరమని బకాయిల చెల్లింపులో మరింత జాప్యం జరిగితే కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతునందున వెంటనే బీసీ విద్యార్థుల స్కాలర్ షిప్‌లు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇటీవల చేపట్టిన ఇంటింటా సమగ్ర కుటుంబ కులగనణ సర్వేలో ఆర్థిక సామాజిక విద్య, ఉపాధి రాజకీయ పరిస్థితితో పాటుగా కులాల సేకరణ జరిపి సుమారు రెండు నెలలు కావస్తున్నదని ఆ సర్వే ఫలితాలను అధికారికంగా త్వరగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వంను బీసీ సాధికారిత సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు.
సమగ్ర కుటుంబ సర్వేలో తేలిన బీసీ కులగణన ప్రకారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా డోర్ లాక్ ఉన్న కుటుంబాలకు అందుబాటులో లేని కుటుంబాల వివరాలను మళ్లీ సేకరించుటకు ప్రత్యేక సర్వేను నిర్వహించాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు.కేంద్ర ప్రభుత్వము చేపట్టనున్న జనగణన సర్వేలో కులగణన సర్వే చేపట్టాలని బీసీ జనాభా ప్రాతిపదికపై చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించుటకు ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్లు పెంచుటకు పార్లమెంటులో ఆమోదం తెలిపి చట్టం చెయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు సమావేశంలో పాల్గొన్న బీసీ సాధికారిత సంఘం నేతలు తూపుకారి సత్తయ్య పట్టణ అధ్యక్షులు ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి గోగికారీ సత్యం జిల్లా ఉపాధ్యక్షులు రామస్వామి గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు. ఉయ్యాల భూమయ్య జిల్లా కార్యదర్శి చేను హేళపతి పట్టణ ఉపాధ్యక్షులు గంగ శ్రీకాంత్ పట్టణ యువత అధ్యక్షులు ముద్రకోల శ్రీకాంత్ పట్టణ కార్యదర్శి అన్నారపు ఇస్తారి జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు..

# సుందరమయంగా కలెక్టరేట్ ఆవరణ

**గ్రీనరీ పెంపు, గార్డెనింగ్‌తో సరికొత్త రూపును సంతరించుకున్న కలెక్టరేట్**

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కలెక్టరేట్‌లో పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం**



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి-1:**
ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక శ్రద్ధతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటులో భాగంగా పూలు, అలంకరణ, వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కలెక్టరేట్ లోని ఫౌంటెన్ చుట్టూ, ఆవరణ చుట్టూరా అలంకరణ మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను కుండీలలో కార్యాలయం ముందు భాగంలో ఉంచడం జరిగింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన గార్డెనింగ్ లో, పూల కుండీలలో కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేలా పోయిన్సెట్టియా రెడ్, మినీ ఇగ్జోర, టోపియరీ - ఫికస్ బ్లాక్, అరెకా పామ్, సైకస్, పెన్సిల్ పెయిన్, హెలికోనియా ఆరంజ్, కోలియస్ రెడ్, బ్లాకు ఏరాంతమం, దేనేలియ వేరిగేటెడ్, ట్యూబ్ రోజ్ -డబల్ ఫ్లవర్, ట్యూబ్ రోజ్ సింగిల్ ఫ్లవర్, లెమన్ గ్రాస్, క్రీపర్, ఆగ్లోనియ, చైనా బాక్స్, క్రిసాంతిమం, హైబ్రిడ్ రోజ్, రాయల్ పామ్, గోల్డెన్ దురంత, రాదర్ మాచెర వంటి రకాల దాదాపు 12 వేలకు పైగా మొక్కలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ భవనం మధ్యలో అందమైన ఆకృతిలో పచ్చిక పూల మొక్కలను ఫౌంటేన్ చుట్టూ అద్భుతంగా నాటడం జరిగింది. ఈ గార్డెన్ తో జిల్లా కలెక్టరేట్ సరికొత్త రూపును సంతరించుకుంది. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద గార్డెనింగ్ తో పాటు కలెక్టర్ ఛాంబర్ ప్రక్కన, ప్రవేశం దగ్గర, కార్యాలయాల వద్ద కుండీలలో మొక్కలను అధికారులు ఏర్పాటు చేశారు.

# ముదిరాజ్ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ లో జరిగిన ముదిరాజ్ సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు..
ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లతు ముదిరాజ్ కులస్తుల అందురు కలసి గట్టుగా మొన్నటి ఎన్నికల్లో ఎన్నుకున్న నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు జిల్లాలోఉన్న ముదిరాజ్ కు ల స్తులకు నూతన కార్యవర్గం ఒక దిక్సూచిగాఅండగా ఉండాలి.. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలును అందరికి అందేలా చూడాలి.రాబోవు రోజుల్లో ముదిరాజుల అభివృద్ధికి పాటు పడాలి.కులం ఒక బలం బలగం లాగా పని చేస్తుంది.మనం కలసి గట్టుగా ఉండి ఇతర కులాలను కలుపు కొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి గ్రామాల్లో ప్రశ్నించే వారికి గొప్ప గుర్తింపు ఉంటుంది సాటి బీసీ బిడ్డలుగా బీసీ ఎస్టీ ఎస్సీ లకు అండగా ఉండాలి పని చేసిన వారికి ప్రజలు తప్పకుండా పట్టం కడతారు వారికి గుర్తింపు తప్పకుండా వస్తుంది నాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా ఈ రోజు మీ ముందు ఉన్నా ముదిరాజ్ ల చిరకాల కోరిక బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చడానికి నా వంతు ప్రయత్నం చేస్తా మిడ్ మానేరు డ్యాం లో చేపల పెంపకానికి కేజీ కల్చర్ ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది మత్స్యకారులు ఈ పథకాన్ని వియోగించు కోవాలి ప్రభుత్వం తరపున సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది రాహుల్ గాంధీ దేశంలోని అసమానతలు రూపుమాపడానికి కుల గణన జరగాలని పేరొన్నారు దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణన నిర్వచించడం జరిగింది బీసీ ల రిజర్వేషన్ పెంచడం జరుగుతుంది ప్రజా ప్రభుత్వంలో ఇంచుమించు 50 కోట్లతో 16 కలలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది..
రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనర్టీ లము అందరూ కలసి గట్టుగా ఉండాలి మహాత్మా జ్యోతి రావు పూలే పేరును ప్రజా ప్రభుత్వంలో ప్రగతి భవన్ కు ప్రజా భవన్ గా నామకరం చేశారు మహనీయుల అడుగు జాడల్లో నడుస్తూ ముందుకు పోదాం ముదిరాజ్ జిల్లా సంఘ భవనానికి నా వంతు కృషి చేస్తా ముదిరాజ్ లకు అండగా ఉంటా అని తెలిపారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ. ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ. శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు.
మ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.
ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి.శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్

**ఉపాధి, వ్యవసాయ రంగాల పట్ల ఉదాసీనత**

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు**



**ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో ఫిబ్రవరి 1 :**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 - 26 కేంద్ర బడ్జెట్ సంపన్నుల బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ మరోసారి ధనిక, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. అంకెల గారడీ చేసిందని ఆయన తెలిపారు. కేంద్ర బడ్జెట్పై స్పందిస్తూ శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగి ఉపాధి లేక యువత దేశానికి భారమవుతున్న దశలో ఉపాధి రంగాలను పూర్తిగా విస్మరించారని ఆయన తెలిపారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం గననీయంగా పెరిగిందని పెరిగిన నిరుద్యోగానికి తగిన రీతిలో ఉపాధి కల్పన లేదన్నారు. అసలు ఉపాధి కల్పన ఊసెత్తలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ దేశంలో 50 శాతానికి పైబడి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంభించారన్నారు. ప్రతి బడ్జెట్లోనూ వ్యవసాయ రంగానికి కేటాయింపులు జరపడం దానిని ఖర్చు చేయకపోవడం అలవాటుగా, బిజెపికి అనవాయితీగా వస్తుందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను నిలువరించే ఏ చర్య బడ్జెట్లో లేదని ఇది సంపన్నులను మరింత సంపన్నులుగా పేదవాడిని మరింత పేదవానిగా మార్చే బడ్జెట్ అని హేమంతరావు స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య, వైద్యం, గ్రామీణ పేదలకు అవసరమైన గ్రామీణ ఉపాధి హామీ పథకం మొదలైన వాటికి నామ మాత్రపు కేటాయింపులు చేశారని ఆరోపించారు. బీమా రంగంలో నూరు శాతం ఎఫ్ఐలను ఆహ్వానించడం ద్వారా ప్రైవేటు రంగానికి మోడీ సర్కార్ తలొగ్గినట్లు అయిందని దీనితో పబ్లిక్ సెక్టార్ పూర్తిగా దెబ్బతింటుందని ఆయన తెలిపారు. ధరల నియంత్రణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదని దీనితో పేదలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. తెలంగాణ పట్ల రాజకీయ వివక్ష ప్రదర్శించారని హేమంతరావు తెలిపారు. ఒక రాష్ట్రంగా పరిగణించకుండా కక్ష సాధింపు ధోరణిని అవలంభించారని ఇది కేవలం బిజెపి రాజకీయ అవసరాలు, మోడీ అనియయుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని హేమంతరావు తెలిపారు.

# రంగసాయిపేటలో వైభవంగా బొడ్రాయి దేవతలకు పూజలు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 వ డివిజన్ రంగసాయిపేట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వద్ద నెలకొల్పిన బొడ్రాయి దేవతలకు ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు శనివారం విశేష పూజ నిర్వహించారు.రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ తో పాటు శ్రీరామ భజన మండలి, భగీరథ యూత్ ఆధ్వర్యంలో బొడ్రాయి దేవతలకు జలాభిషేకాన్ని నిర్వహించారు. తమ పిల్లాపాపలను బొడ్రాయి దేవతలు చల్లగా చూడాలని ఈ సందర్భంగా భక్తులు వేడుకున్నారు.ఈ సందర్భంగా రంగసాయిపేట, తెలంగాణ కాలనీ, సాయి నగర్ కాలనీకి చెందిన మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఇక్కడ వేద పండితులు భార్గవ శర్మ, ప్రదీప్ శర్మలు మండప పూజ, గణపతి హోమం, పుణ్యావచనం కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా ఇక్కడ ఏర్పాటుచేసిన కాలభైరవ, భద్రకాళి మాత చిత్రపటాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ నలబోలా శివకుమార్ బిట్ల రవీందర్, జమున, నాగెల్లి సత్యం నిరంజన్ మధు సోమ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల సీతారామన్ బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



శనివారం పార్లమెంట్లో నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అసం తృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మైనార్టీలు, దళితులు, మహిళలు తమ భద్రతపై ఆందోళన చెందుతున్నారని, బడ్జెట్‌లో మహిళల భద్రత ఊసెత్త లేదని అన్నారు.
ఆంధ్ర, బీహార్ కు ప్రకటించిన దాంట్లో తెలంగాణకు 25 శాతం కూడా ప్రకటించలేదన్నారు. వారికి ఎందుకిచ్చారు అని మేము అడగటం లేదు మాకు కూడా న్యాయం చేసి సమానంగా నిధులు ప్రకటించి వుంటే బాగుండేదనీ, ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణను మరోసారి విస్మరించారని మండిపడ్డారు.రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ సంస్థలను కేటయించాలని ఎప్పటినుంచో అడుగుతున్నా ఈ బడ్జెట్‌లో కూడా కేటాయించలేదన్నారు. జిల్లాకో నవోదయ విద్యాలయం కేటయించాలన్న మా వినతిని పెడచెవిన పెట్టారని ఆరోపించారు. అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూల్స్ ఉన్నాయి. తెలంగాణ ఈ బడ్జెట్‌లో సైనిక్ స్కూల్‌కు నోచుకోలేదన్నారు. ఎన్నికలుంటేనే రాష్ట్రాలను పట్టించు కుంటామన్న వైఖరి సరికాదని, మోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు.రూ. 50 లక్షల 65వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం వాళ్ల అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అన్ని శాఖల మంత్రులను అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు.
బీజేపీ, ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదు. ధరల మంటను నియంత్రించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నిత్యావసరాల కొనుగోలు శక్తి క్రమంగా తగ్గుముఖం పడుతున్నదని పేర్కొన్నారు.

# "పే బ్యాక్ టు సొసైటీ"- క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 1:**
ఉన్నత చదువులు చదువు ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు గత 10 సం ఆసరా గా నిలుస్తూ ఆర్థిక సహాయం చేస్తున్న పే బ్యాక్ టు సొసైటీ - ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ 5 వ సం. ర క్యాలండర్ ని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి , తెలంగాణా ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల రాష్ట్ర ఫౌండర్ అధ్యక్షులు , రిటైర్డ్ ఐ పి ఎస్ , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్ లు ఆవిష్కరించారు . ఈ కార్యక్రమ్మాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యేలు వివేక్ , నాగరాజ్ లు మాట్లాడుతూ భారతరత్న డా బీ ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్స్ పలాలు అనుభవించిన వారు వచ్చిన సమాజానికి సహాయ సహకారాలు అందిస్తూ వాటిలో ముఖ్యంగా మన సమాజములోని పేదల విద్యకు ఆసరాగా నిలవాలని కోరినారు . ఈ యొక్క కార్యక్రమంలో పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు , సొసైటీ బాద్యులు డా ఎమ్ ఫ్ గోపినాథ్ , జాతీయ మాలల అధ్యక్షులు జి. చెన్నయ్య , పల్లా రాజశేఖర్ , జమ్మి జైపాల్ , చీహేచ్ కనకయ్య , డి ప్రతాప్ , బి ప్రవీణ్ , ఐ ఎమ్ జె ఏ జర్నలిస్తుల బాద్యులు నుండి పప్పుల వేణు , బాబురావు , యు రమేష్ , జి సాయిబాబు , కే దిలీప్ , ఎర్రా రమేష్ , వి మోహన్ , యు జగన్ , ఐ ఎమ్ ఎల్ ఏ లాయర్ల సంగం బాద్యులు మర్రి ప్రకాష్ , వరద నరసింహారావు , పూర్వ పబ్లిక్ ప్రాసీక్యూయెటర్ తలమల హస్సేన్ , లింగాల రవికుమార్ , ప్రభాకర్ , జి కృష్ణ , నర్సింహారావు , రమేష్ , ఎమ్ ప్రకాష్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది. ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు ఏడు కేసులు నమోదు కాబడ్డాయి. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించదమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## గుండె భద్రంగా వుంటేనే ఆరోగ్యం - పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి ప్రసాద్ రావు

### కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి - నున్నా నాగేశ్వరరావు

### కాలుష్యం ద్వారా పెరుగుతున్న స్కిన్ ఎలర్జీలు - ప్రముఖ చర్మ వ్యాదుల డాక్టర్ కందుల రాధిక రాణి...

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 1

ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ముందు అత్యంత కీలకమైన గుండె ఆరోగ్యకరంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిమ్స్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్, ప్రముఖ హార్ట్ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బోడేపూడి విజ్ఞాన కేంద్రం, మరియు సిపిఎం. పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. మెడికల్ క్యాంపులో 200 మంది పేషెంట్లకు హార్ట్ కు సంబంధించిన ఈ సి జి. ఉచితంగా తీయించి డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచనలు సలహాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హార్ట్ ఎటాక్ వస్తే ఖరీదైన ఆపరేషన్ గా భావించారని ఇప్పుడు ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ వైద్యం ద్వారా తక్కువ ఖర్చుతో ఆపరేషన్ లు చేయడానికి వీలు ఏర్పడింది అని పేర్కొన్నారు. పేదలకు పూర్తిగా వైద్యం అందించాలని కోరికతో తాను నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ గా వున్నపుడు పేషెంట్లు కోసం మౌలికమైన



సౌకర్యాలు కోసం ప్రయత్నం చేశాను అని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆహారం తీసుకొన్న తర్వాత కచ్చితంగా ఆహారం జీర్ణం కావడానికి వ్యాయామం చేయాలని కోరారు. రోజూ వారీ పనిలో భాగంగా వ్యాయామం వుండే విధంగా చూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సి.పి.ఎం. పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ మెడికల్ క్యాంపు కు మరో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ స్కిన్ డాక్టర్ కందుల రాధిక రాణి మాట్లాడుతూ సమాజం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చర్మ వ్యాదులు ఎదుర్కొనే వారి సంఖ్య బాగా పెరిగింది అని, రానున్న కాలంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచించారు. నగరాల్లో కాలుష్యం పెరగటం వల్ల కూడా శరీరంపై చర్మ వ్యాదుల ప్రభావం పడుతుందని, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా స్కిన్ ఎలర్జీలను ఎదుర్కోవచ్చు అని తెలిపారు.

ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ తదితర అనారోగ్య సమస్యలకు డాక్టర్ లు పరిక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మరియు కంటి, చెవి,ముక్కు గొంతు, అలాగే చర్మవ్యాధులకు పరిక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ చీకటి భారవి , డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జి.రాజేష్, పార్టీ ఖమ్మం, పాలేరు డివిజన్ కార్యదర్శిలు వై.విక్రమ్, బండి రమేష్,నాయకులు వై.శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, సుబ్బారావు , అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, పగడాల నాగేశ్వరరావు, శ్రీదేవి , నర్రా రమేష్, శివనారాయణ, పామర్తి వాసు, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, పి వాసు , స్వామి, జె వెంకన్న బాబు, భద్రం, డి వీరబాబు, నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారు

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్నికల అబ్జర్వర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సీమపూరి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి రాజేష్ లిలోటియాతో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ. ఎన్నికల అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కేజ్రీవాల్ సీఎంగా ఉంటూ ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కోట్లను కొల్లగొట్టారు . సామాన్యుడు ప్రభుత్వము లోకి వచ్చారు ప్రజలకు మేలు జరుగుతుంది అనుకుంటే ప్రజలకు చేసింది ఏమీ లేదంటూ రామకృష్ణ అన్నారు. ఢిల్లీలో ఉన్న ప్రజలు కాలుష్యంతో బాధపడుతూ ఇంకా చాలా ఏరియాలో చెత్తతో దుర్వాసనతో కూడి ఉండడం చాలా బాధాకరమన్నారు. సరైన ఉపాధి లేక ఉన్న పేద ప్రజలకు ఉపాధి కల్పించలేకపోయారని ప్రజలు అభివృద్ధి లేక ఎక్కడ వేసిన గొంగడి లానే ఉన్నారని వారందరూ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అని ఇక్కడున్న సీఎంను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు అవినీతి తప్ప అభివృద్ధి మాత్రం జరగలేదు అన్నారు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీకి చేసిందేమీ లేదని ఢిల్లీ ప్రజలను అన్ని విధాలుగా మోసగించే ప్రయత్నాలు చేశారని ఇక్కడ ఉన్న సీఎం మరియు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ ప్రజలను మోసం చేస్తూ వచ్చారని చెప్పుకొచ్చారు అమిత్ షా మోదీ ప్రజలను మోసగింప చేసే ప్రయత్నాలు చేశారని బిజెపి అబద్ధాలతో పబ్బం గడుపుకున్నా ప్రయత్నం చేశారని ఢిల్లీ ప్రజలకు చేసిన అభివృద్ధి లేదని వారి ప్రయోజనం మోసం చేయడంలో వారు ముందున్నారని మోడీ మరియు అమిత్ షా ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ కులం మతంతో చిచ్చు పెడుతూ మతకల్లోలు రేపుతూ భారతదేశమును సర్వనాశనం చేస్తున్నారు అందుకే ఇక్కడ ప్రజలు సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వారికి మంచి జరుగుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నారని ప్రచారంలో భాగంగా ఢిల్లీ ప్రజల దగ్గర మంచి స్పందన వస్తుందని రామకృష్ణ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి శ్రీధర్ వివిధ రాష్ట్రాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపరిశుభ్ర హెూటల్లకు జరిమానాలు

### రెండు హెూటల్ లకు రూ.60 వేల పెనాల్టీ విధింపు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అపరిశుభ్ర పరిస్థితుల్లో హెూటల్స్ నిర్వహిస్తున్న నిర్వాహకులకు రూ. 60 వేలు పెనాల్టీ విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే యూ సి రెండవ గేటు సమీపంలో గల కనకయ్య హెూటల్, రెడ్డి హెూటల్ ల నిర్వాహకులు సరియైన హైజీన్ పద్ధతులు పాటించడం లేదని ఫిర్యాదులు అందాయని, ఈ నేపథ్యంలో శని వారం ఆకస్మికంగా అట్టి హెూటల్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని, వంట గది మూత్రశాలల నిర్వహణ సరిగా లేదని వర్కర్ లకు పి పి ఈ కిట్లు లేవని, ఫైర్ సేఫ్టీ లేదని, హెూటల్ ఆవరణ అపరిశుభ్రత తో ఉందని, డ్రైన్ ఔట్ లెట్ సరిగా లేదని జాలీ అమర్చలేదని, హెూటల్ వ్యర్థాలు నేరు గా డ్రైన్ లోకి వదలడం తదితర కారణాలను గుర్తించడం జరిగిందని, నిబంధనల ఉల్లంఘనల దృష్ట్యా కమిషనర్ ఆదేశాల మేరకు కనకయ్య హెూటల్ కు రూ.50 వేలు రెడ్డి హెూటల్ కు రూ.10 వేలు పెనాల్టీ విధించడం జరిగిందని అన్నారు. నగర పరిధి లోని




హెూటల్ నిర్వాహకులు ఆరోగ్యకర వాతావరణంలో హెూటల్స్ నిర్వహించాలని లేనిచో నిబంధనల మేరకు జరిమానాలు విధింపుతో పాటు సీజ్ చేసే అధికారం బల్దియా కు ఉందని సి ఏం హెచ్ ఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు గోల్కొండ శ్రీను అనిల్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం హైదరాబాదులో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు. వేం నరేందర్ రెడ్డిని. మర్యాదపూర్వకంగా కలిసిన. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

## సోషల్ మీడియా సెంటర్‌గా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం



### పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నీలగిరి వార్త.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఫామ్ హౌస్ పాలన– గడిల పాలన కోరుకోవడం లేదని ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా సెంటర్లు పెట్టి ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారని, వారి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రాలేదని, ప్రతిపక్ష నేతగా ఏడాది నుండి అసెంబ్లీ చూడలేదని, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పారని, కెసిఆర్ కుమార్తె కవితపై ఇప్పుడు మరో లిక్కర్ ఆరోపణలు రావడంతో వారి అంశాలు పక్క దారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు.

కుటుంబ కలహాలతో రైతు ఆత్మహత్య చేసుకుంటే,మా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని, టిఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే నైతిహ హక్కు లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కెసిఆర్ కుటుంబం దేశాన్ని విడిచి పారిపోయే పరిస్థితి అని, కెసిఆర్ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూని చేసిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇచ్చి నిలబెట్టిన ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని, కెసిఆర్ కుటుంబ పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు. అర్హులైన వారి లిస్టు ప్రజల ముందు పెట్టి, ప్రాధాన్యత క్రమంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నామని, విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని అని, టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 16 సీట్లు వస్తాయని ప్రచారం చేసుకున్నారని, కనీసం ఒక్క సీటు కూడా గెలవకపోవడం,7 స్థానాల్లో డిపాజిట్లు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.

## బడ్జెట్ అన్ని రంగాల వారికి ఆమోదయోగ్యంగా ఉంది

### ఐ సి ఏ ఐ చైర్మన్ భగవాన్ దాస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ముఖ్యంగా వ్యవసాయ అభివృద్ధి మరియు చిన్న పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవడంతో పాటు ఇండి విద్యువల్ ఇన్కమ్ 12 లక్షల వరకు టాక్స్ మాఫీ మరియు టిడిఎస్ , టిసిఎస్ ప్రక్రియను సరళి కృతం చేశారని వ్యాపార రంగాల అభివృద్ధి ఆర్థిక రంగాల అభి వృద్ధి కోసం ఈ బడ్జెట్ నీ రూపొందించి అందరికీ అనుకూలంగా ఉండే విధంగా బడ్జెట్ ని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ దేశంలోని అన్ని వర్గాల వారికి న్యాయం చేశారని ధన్యవాదాలు తెలియజేసిన ఐ సి ఏ ఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ సీఏ భగవాన్ దాస్ ముందడ తెలిపారు.

## 23 వసంతాల భద్రాద్రి కళాభారతి




నీలగిరి వార్త


అల్లం నాగేశ్వరరావు మదిలో మెదిలిన ఆలోచనే ఈ భద్రాద్రి కళాభారతి కి నాంది 2021 అక్టోబర్ 21న భద్రాచలంలోని కొందరు కళాకారులతో కలిసి భద్రాద్రి కళాభారతి నీ స్థాపించారు ఆనాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఫిబ్రవరి నెలలో రాష్ట్ర రాష్ట్ర ఇతర ప్రాంతాల్లో కళాకారులను పిలిపించి నాటికలు, జానపద నృత్యాలు, జానపద పాటలు, శాస్త్రీయ నృత్యాలు, మిమిక్రీ, ఇంద్రజాలం లాంటి అనేక కార్యక్రమాలను జరుపుతున్నారు. అంతేకాకుండా భద్రాద్రి కళాభారతి బృందం కూడా అనేక ప్రాంతాలలో నాటికలు ప్రదర్శించి పలు బహుమతులు గెలుచుకున్నారు. ఆనాటి నుండి నేటి వరకు భద్రాచలంలో 120 నాటికల వరకు ప్రదర్శింపజేశారు. వందమంది ప్రముఖ రంగస్థల టీవీ సినీ కళాకారులను సన్మానించింది ఈ భద్రాద్రి కళాభారతి వేదిక అలాగే ఈ సంవత్సరం కూడా 23వ అంతర్ రాష్ట్రస్థాయి నాటకోత్సవ సాంస్కృతిక సంబరాలు ఈ నెల నాలుగు ఐదు ఆరు తేదీలలో జూనియర్ కళాశాల క్రీడా మైదానం లోని కళావేదికపై జరుపనున్నారు. నాలుగవ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి ఉత్తరాంధ్ర వారి దేవరాగం నాటిక. మంగాదేవి తో పద్యాలపన. ప్రముఖ జానపద కళాకారుడు జానకి రావు తో జానపద పాటల హంగామా...ఐదవ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటల నుండి హైదరాబాద్ వారి స్వేచ్ఛ నాటిక.. ఈటీవీ పాడుతా తీయగా జూనియర్స్ వాగ్దేవి ధీరజ్ సహస్ర రిషీల్ వేదాన్ష్ ల చే సినీ పాటల సందడి..... ఆరవ తేదీ సాయంత్రం 6 గంటల నుండి గుంటూరు వారి ఇంద్రప్రస్థం నాటిక, ప్రజా యుద్ధ నౌక గద్దర్ కుమార్తె వెన్నెల మాట పాట, ఎస్ పాల్ చే జానపద పాటల సందడి ప్రముఖ మిమిక్రీ కళాకారుడు రమేష్ చే మిమిక్రీ ప్రదర్శన జరగనున్నవి. ఈ కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు భద్రాద్రి కళాభారతి కార్యవర్గం అయినటువంటి అల్లం నాగేశ్వరావు. కే నరసింహారావు. రామరాజు. పోతుల రమేష్. జి శ్రీనివాసులు తెలిపారు.

## రాజయ్య నగర్ గ్రామంలోని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలనీ ఏర్పాటు చేయాలి

### బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

చర్ల మండలం సుబ్బంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాజయ్య నగర్ గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రేయర్ ఫెలోషిప్ సంస్థ చైర్మన్ కేపి జోస్, జోమోల్ వారి సహకారంతో గ్రామంలో ఉన్న 25 మంది విద్యార్థుల చదువులకు అవసరమైన బ్యాగులు పెన్నులు పుస్తకాలు బోర్డు మరియు తాత్కాలిక ఉపాధ్యాయురాలని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఆర్టికల్ 21/ఏ ఉచిత నిర్బంధ విద్య 2009 చట్టం ప్రకారం భారతదేశ ప్రజలందరికీ ముఖ్యంగా ఆరు నుండి 14 సంవత్సరాల బాల బాలికలకు ఉచితంగా విద్యను అందించాలని భారత రాజ్యాంగ చట్టం చెబుతున్నప్పటికీ నేటికీ కొన్ని గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ విద్య అందడం లేదని అందులో భాగంగా చర్ల మండలంలోని సుబ్బంపేట పంచాయతీలోని రాజనగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేదని తక్షణమే ఆ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ని ఏర్పాటు చేయాలని ఆ గ్రామంలో ఉన్న విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా చదువుకు దూరం అవుతున్న రాజయ్య నగర్ విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకొని ఐపీఎఫ్ ఇంటర్నేషనల్ ప్రేయర్ ఫెలోషిప్ సంస్థ వారు విద్యార్థులు చదువులకు అవసరమైన పెన్నులు, పుస్తకాలు మరియు ఉపాధ్యాయురాలని నియమించడం సంతోషకరమైన విషయం అని అన్నారు ఈ రకమైన కృషిచేసిన



ఐపిఎఫ్ సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేశారు .భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం ఆదివాసి ప్రాంతాల్లో ఉచిత నిర్బంధ విద్య ఏర్పాటు చేయవలసి ఉండగా ప్రభుత్వాలు ఆ పనిని విస్మరించి ఆదివాసి బాలబాలికలకు విద్యను దూరం చేస్తున్నారని మండిపడ్డారు ఎన్నో సంవత్సరాల నుంచి ఈ గ్రామంలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు తెలియజేసినప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం దుర్మార్గం అని అన్నారు ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసి గిరిజన బిడ్డలకు నాణ్యమైన నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండ కౌశిక్, పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నాం మోహన్, మరియు ఐపీఎఫ్ సంస్థ నాయకులు వి దానియేలు, హనూక్, జి జాన్ పాల్, ఏ బెన్నీ మరియు గ్రామస్తులు రేగ ఆంధ్రయ , బాయమ్మ , జములు, జోగయ్య, సురేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## "తునికి జోగబాయమ్మ" మరణంపట్ల నివాళులర్పించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న నల్లబల్లి గ్రామ వాస్తవ్యులు, ఆత్మీయులు కీ||శే||లు తునికి జోగబయమ్మ అనారోగ్యంకారణంతో పరమపదించిన సందర్భంగా నేడు వారి భౌతికఖాయానికి పూలమాలలు వేసి,శ్రద్ధాంజలి ఘటించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచిన నియోజకవర్గ శాసనసభ్యులు... తెల్లం వెంకటరావు ...!! ఈ నివాళి కార్యక్రమంలో, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు స్థానిక గ్రామపెద్ధలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 4న యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ప్రమాణస్వీకార మహెూత్సవం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



కొత్తగూడెం ఫిబ్రవరి 4 తేదీ మంగళ వారం ఉదయం 11 గంటలకు గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ప్రమాణస్వీకారం జరగనుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొనాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.